# బీఆర్‌ఎస్‌తోనే ముదిరాజ్‌లకు గుర్తింపు



మంత్రి కేటీఆర్ కు ముదిరాజ్ కులస్తులు బీఆర్ఎస్ కోసం చేసిన కార్యక్రమాలతో రూపొందించిన పుస్తకాన్ని అందించిన ముదిరాజ్ మహాసభ జిల్లా అధ్యక్షుడు గుర్రాల మల్లేశం

- ముదిరాజ్ మహాసభ జిల్లా అధ్యక్షుడు గుర్రాల మల్లేశం

తెలంగాణచౌక్, అక్టోబర్ 18: బీఆర్ఎస్ పాలనలోనే ముదిరాజ్ కులస్తులకు రాజకీయంగా గుర్తింపు లభిస్తున్నదని ముదిరాజ్ మహాసభ జిల్లా అధ్యక్షుడు గుర్రాల మల్లేశం తెలిపారు. బుధవారం కరీంనగర్‌లో ప్రజా ఆశీర్వాద సభకు వచ్చిన రాష్ట్ర ఐటీ, పురపాలక శాఖల మంత్రి కేటీఆర్ స్థానిక మంకమ్మతోటలో బీఆర్ఎస్ నాయకుడు దుబ్బాక రమేశ్ ఇంటికి వెళ్లారు. అక్కడ మంత్రి కేటీఆర్‌ను గుర్రాల మల్లేశం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ముదిరాజ్ కులస్తులు తెలంగాణ ఉద్యమం నుంచి నేటి వరకు బీఆర్ఎస్ కోసం చేపట్టిన కార్యక్రమాలతో రూపొందించిన ముదిరాజ్ ధూంధాం పుస్తకాన్ని మంత్రి కేటీఆర్‌కు అందజేశారు. అనంతరం గుర్రాల మల్లేశం మాట్లాడుతూ, రాబోయే రోజుల్లో ముదిరాజ్ కులస్తులకు ఎమ్మెల్సీ, కార్పొరేషన్ పదవులతో పాటు మరిన్ని సంక్షేమ పథకాలను అమలు చేస్తామని మంత్రి కేటీఆర్ తెలిపినట్లు పేర్కొన్నారు. బీఆర్ఎస్ గెలుపు కోసం ప్రతి ముదిరాజ్ బిడ్డ కృషి చేయాలని గుర్రాల మల్లేశం పిలుపు నిచ్చారు.

# మాయమాటలు నమ్మద్దు



మంథనిలో పార్టీలో చేరిన మహాముత్తారం మండలం నిమ్మగూడెం యువకులకు కండువాలు కప్పుతున్న పుట్ట మధూకర్

- మోసం చేసే వాళ్లను గుర్తించాలి
- ఆశీర్వదించండి.. మరింత అభివృద్ధి చేస్తా
- మంథని బీఆర్ఎస్ అభ్యర్థి, జడ్పీ చైర్మన్ పుట్ట మధూకర్

మంథని, అక్టోబర్ 18: ఎన్నికల్లో ప్రజలను మభ్య పెట్టి, మాయమాటలు చెప్పి మోసం చేసేందుకు ప్రతిపక్షాలు చూస్తున్నాయని, వారి అబద్ధాలను, మోసాలను నమ్మవద్దని బీఆర్ఎస్ మంథని నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి, పెద్దపల్లి జడ్పీ చైర్మన్ పుట్ట మధూకర్ ప్రజలకు విజ్ఞప్తి చేశారు. తనకు ఒక్కసారి ఎమ్మెల్యేగా అవకాశం కల్పిస్తే.. మరింత అభివృద్ధి చేస్తానని భరోసా కల్పించారు. మంథని పట్టణంలో కాటారం మండల కేంద్రానికి చెందిన వంద మంది యువకులు, గంగారం గ్రామానికి చెందిన వంద మంది యువకులు, మహిళలు, ముత్తారం మండలం ఖమ్మంపల్లి ఎస్సీ కాలనీకి చెందిన సుమారు వంద మంది యువకులు, ఖమ్మంపల్లి గ్రామపంచాయతీ పరిధిలోని సందరెల్లికి చెందిన మహిళలు, యువకులు, ముత్తారం మండలం మైదంబండకు చెందిన 30 మంది యువకులు, మహదేవపూర్ మండలం సూరారం గ్రామానికి చెందిన వంద మంది యువకులు, మహిళలు, మహాముత్తారం మండలం నిమ్మగూడానికి చెందిన దాదాపు వంద మంది యువకులు బుధవారం వేర్వేరుగా బీఆర్ఎస్‌లో చేరారు. వీరందరికీ పుట్ట మధూకర్ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా పుట్ట మధూకర్ మాట్లాడారు. రాష్ట్రంలో, నియోజకవర్గంలో అనేక సంవత్సరాలు అధికారంలో ఉన్న కాంగ్రెస్ మహానీయుల చరిత్రను మనకు తెలియకుండా చేసిందన్నారు. మన కోసం పోరాటం చేసిన మహానీయుల చరిత్ర ప్రతి ఒక్కరూ తెలుసుకోవాలన్నారు. ఈ ప్రాంత ప్రజలకు మహానీయుల చరిత్ర తెలియజేయాలనే ఉద్దేశంతో నియోజకవర్గ కేంద్రమైన మంథనిలో ఎంతో మంది మహానీయుల విగ్రహాలను ఏర్పాటు చేయించానన్నారు. ఈ ప్రాంత ప్రజలను కాంగ్రెస్ నాయకులు కేవలం ఓటు వేసే యంత్రాలుగా మాత్రమే చూశారని వాపోయారు. కానీ ఎన్నడూ అభివృద్ధి, సంక్షేమం గురించి ఆలోచించలేదన్నారు. రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో నియోజకవర్గ ప్రజలు ఓటు ద్వారా తనను ఆశీర్వదిస్తే పాలకుడిగా కాకుండా సేవకుడిగా పని చేస్తూ ఈ ప్రాంతాన్ని మరింత అభివృద్ధి చేస్తానని హామీ ఇచ్చారు. ఆయా కార్యక్రమాల్లో భూపాలపల్లి జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ జక్కు శ్రీహర్షిణి, భూపాలపల్లి జిల్లా బీఆర్ఎస్ నాయకుడు జక్కు రాకేశ్, ఎంపీపీ జక్కుల ముత్తయ్య, జడ్పీటీసీ చెల్కల స్వర్ణలత అశోక్, సింగిల్ విండో చైర్మన్ గుజ్జుల రాజిరెడ్డి, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు పోతుపెద్ది కిషన్‌రెడ్డి, వైస్ ఎంపీపీ సుధాటి రవీందర్‌రావు, సర్పంచ్‌ల ఫోరం మండలాధ్యక్షుడు నూనెకుమార్, ఎంపీటీసీల ఫోరం మండలాధ్యక్షుడు అల్లం తిరుపతి పాల్గొన్నారు.



పెద్దపల్లి: గులాబీ కండువా కప్పుతున్న ఎమ్మెల్యే, బీఆర్ఎస్ అభ్యర్థి దాసరి మనోహర్‌రెడ్డి

# మరోసారి ఆశీర్వదించండి

- బీఆర్ఎస్ హయాంలోనే మైనార్టీల అభివృద్ధి
- పెద్దపల్లి బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి దాసరి మనోహర్‌రెడ్డి

పెద్దపల్లి/పెద్దపల్లి రూరల్/కాల్వశ్రీరాంపూర్, అక్టోబర్18: గత రెండు పర్యాయాలు ఆదరించిన విధంగా మరోసారి అండగా ఉండాలని, రాబోయే రోజుల్లో నియోజకవర్గ రూపు రేఖలు మారుస్తానని పెద్దపల్లి బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి దాసరి మనోహర్‌రెడ్డి అన్నారు. బీఆర్ఎస్ హయాంలోనే మైనార్టీల అభివృద్ధి జరిగిందని, ముస్లింలకు ఎల్లవేళలా అందుబాటులో ఉండి అండగా ఉంటానని భరోసా ఇచ్చారు. బుధవారం ముస్లిం పెద్దలు అహ్మద్ బేగ్ నివాసంలో నాయకులతో ఎమ్మెల్యే భేటీ అయ్యారు. ఈ ఎన్నికల్లో బీఆర్ఎస్‌కు మద్దతివ్వాలని కోరారు. జిల్లా కేంద్రంలోని క్యాంపు కార్యాలయంలో సబ్బితం గ్రామానికి చెందిన వంద మంది కాంగ్రెస్ నాయకులు ఆ పార్టీకి రాజీనామా చేసి బీఆర్ఎస్‌లో చేరారు. కాగా సుల్తానాబాద్ మండలం చిన్న బొంకూర్, రెబ్బలదేవ్‌పల్లిలోని కాంగ్రెస్, బీజేపీకి చెందిన నాయకులు, కాల్వశ్రీరాంపూర్ మండలం ఆశన్నపల్లెకు చెందిన పలువురు కాంగ్రెస్, బీజేపీ నాయకులు దాసరి మనోహర్‌రెడ్డి సమక్షంలో బీఆర్ఎస్ లో చేరారు. వారికి ఎమ్మెల్యే పార్టీ కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. సీఎం కేసీఆర్ నేతృత్వంలో బీఆర్ఎస్ రూపొందించిన ఎన్నికల మ్యానిఫెస్టోతో ప్రతిపక్ష నాయకులంతా ఆ పార్టీలకు రాజీనామా చేసి గులాబీదళంలో చేరుతున్నారన్నారు.

# వెలుగులు నింపేలా బీఆర్ఎస్ మ్యానిఫెస్టో

- కాంగ్రెస్‌వి అమలు కానీ హామీలు
- రామగుండం బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి కోరుకంటి చందర్
- కోరుకంటి ప్రజా అంకితయాత్రకు బ్రహ్మరథం



యైటింక్లయిన్‌కాలనీ: పార్టీలో చేరుతున్న శ్రీనివాస్‌కు పార్టీ కండువా కప్పుతున్న ఎమ్మెల్యే

గోదావరిఖని, అక్టోబర్ 18: తెలంగాణ ప్రజల జీవితాల్లో వెలుగులు నింపేలా సీఎం కేసీఆర్ మ్యానిఫెస్టో ఉందని రామగుండం బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి కోరుకంటి చందర్ హర్షం వ్యక్తం చేశారు. మానవీయ కోణంలో ప్రజల సంక్షేమం గురించి ఆలోచించే మహోన్నతమైన వ్యక్తి కేసీఆర్ అని కొనియాడారు. కాంగ్రెస్‌వి మోసపూరిత మాటలని, నమ్మితే గోస పడుతామని తెలిపారు. మంగళవారం రాత్రి యైటింక్లయిన్ కాలనీ పట్టణంలో కోరుకంటి చందర్ బస్తీ నిద్ర చేశారు. బుధవారం తెల్లవారు జామున సింగరేణి ఆర్జీ-2 ఓసీపీ-3, వకీల్‌పల్లి గనులను సందర్శించారు. కార్మికులు ఆయనకు బ్రహ్మరథం పట్టారు. అక్కడ జరిగిన గేట్ మీటింగ్‌లో పాల్గొన్నారు. సీఎం కేసీఆర్ ప్రకటించిన మేనిఫెస్టోను వివరించారు. బీఆర్ఎస్ ప్రభుత్వం వచ్చాక సింగరేణి కార్మికులకు జరిగిన మేలు గురించి వివరించారు. బుధవారం ఉదయం కాలనీలోని 15, 16, 17,18 డివిజన్లలో ప్రజా అంకిత యాత్ర చేపట్టారు. డివిజన్లల ప్రజల సమస్యలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆయా కార్యక్రమాల్లో ఆయన మాట్లాడారు. కాంగ్రెస్ ఎన్నికల వేళ ఓట్ల కోసం అమలు కానీ హామీలు ఇస్తూ ఆగం చేయాలని చూస్తుందని పేర్కొన్నారు. కాంగ్రెస్ 60 ఏండ్ల పాలనలో కొట్లాటలు, స్కామ్‌లే తప్ప అభివృద్ధి శూన్యమన్నారు. నాలుగు కోట్ల ఆకాంక్షకు అనుగుణంగా కేసీఆర్‌తో కదం కదం కలిపి నిస్వార్థంగా తెలంగాణ రాష్ట్ర సాధన కోసం ఉద్యమం చేశానని గుర్తు చేశారు. 8వ కాలనీ మాజీ కౌన్సిలర్ బీజేపీ 8వ కాలనీ మండల అధ్యక్షుడు దాసరి శ్రీనివాస్, దాసరి సుశీల, యువమోర్చ మండల అధ్యక్షుడు వడ్లకొండ శ్యాంసుందర్, ఇల్లందుల రమేశ్, కాంగ్రెస్ పార్టీ నుంచి లావుడ్య సమ్మయ్య, బీజేపీ నాయకులు దాసారపు విజయ్‌కుమార్, తాళ్లపల్లి శ్రీకాంత్, కన్నూరి భాస్కర్, కొత్త శ్రీనివాస్, ఆవునూరి రాజు, భరత్ కుమార్, రామిల్ల వెంకటేష్, పోలు రమేశ్, కోమల, వకుల, రజిత, మౌనిక, స్వప్న, కోమల, శారద, రాజయ్యతోపాటు 100 మంది ఎమ్మెల్యే సమక్షంలో పార్టీలో చేరగా, వారందరికి కండువా కప్పి ఆహ్వానించారు.

# ఆగం కావద్దు.. ఆలోచించండి

- మున్సిపల్ చైర్‌పర్సన్ దాసరి మమతారెడ్డి



మహిళను ఆప్యాయంగా పలుకరిస్తున్న మున్సిపల్ చైర్‌పర్సన్ దాసరి మమతారెడ్డి

పెద్దపల్లి, అక్టోబర్ 18: కాంగ్రెసోళ్ల మోసపూరిత వాగ్దానాలు, హామీలను నమ్మి ఆగం కావద్దని, ఆలోచించాలని ప్రజలకు పెద్దపల్లి మున్సిపల్ చైర్‌పర్సన్ దాసరి మమతారెడ్డి విజ్ఞప్తి చేశారు. ప్రజా సంక్షేమం, అభివృద్ధికి పాటు పడుతున్న బీఆర్ఎస్ సర్కారును మరోసారి ఆదరించాలని కోరారు. అనునిత్యం ప్రజలతో మమేకమై ఉంటున్న పెద్దపల్లి బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి దాసరి మనోహర్‌రెడ్డిని అఖండ మెజార్టీతో గెలిపించాలని అభ్యర్థించారు. బుధవారం పట్టణంలోని 26వ వార్డులో బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి దాసరి మనోహర్‌రెడ్డి తరఫున ఇంటింటా ప్రచారం చేసి కారు గుర్తుకు ఓటేయ్యాలని విజ్ఞప్తి చేశారు. పట్టణాభివృద్ధికి బీఆర్ఎస్ సర్కారు అధిక నిధులు కేటాయించిందని చెప్పారు. బీఆర్ఎస్ మ్యానిఫెస్టోలోని పథకాలను వివరించారు. ప్రచారంలో భాగంగా ఆమె మాట్లాడారు. బంగారు తెలంగాణ వైపు వడివడి అడుగులు పడుతున్న తరుణంలో కాంగ్రెసోళ్ల మోసపూరిత మాటలను నమ్మవద్దని సూచించారు. వారెంటీలేనోళ్లు గ్యారెంటీలు ఇవ్వడం హాస్యాస్పదమని ఎద్దేవా చేశారు. కార్యక్రమంలో 26వ వార్డు కౌన్సిలర్ ఎస్ అమ్రేశ్, నాయకులు మొబిన్, శ్రీధర్, సాబీర్‌ఖాన్, అశోక్, జయప్రకాశ్ తదితరులు పాల్గొన్నారు.

# ఎన్ఆర్ఐ కొలుములకు స్వాగతం పలికిన మిత్రులు

- కెనడా నుంచి వచ్చిన సామాజిక సేవకుడు
- పుష్పగుచ్ఛం అందజేసి సత్కరించిన యాదవులు



విమానాశ్రయంలో దామోదర్‌కు స్వాగతం పలుకుతున్న యాదవులు, మిత్రులు

ధర్మారం,అక్టోబర్ 18: ధర్మారం మండలం కొత్తూరు గ్రామానికి చెందిన సామాజిక సేవకుడు, ఎన్ఆర్ఐ (కెనడా)కొలుముల దామోదర్ యాదవ్‌కు యాదవ సంఘ నాయకులు, మిత్రులు ఘన స్వాగతం పలికారు. దామోదర్‌యాదవ్ ఐదేండ్ల క్రితం ఉద్యోగరీత్యా కెనడా దేశానికి వెళ్లి భార్యా పిల్లలతో స్థిరపడ్డాడు. దామోదర్ యాదవ్ సామాజిక సేవలో భాగంగా ఆపదలో ఉన్న ఎంతో అనారోగ్య బాధితులకు, నిరుపేదలకు కొలుముల దామోదర్ యాదవ్ ఫౌండేషన్ ద్వారా ఆర్థిక సాయాన్ని అందిస్తున్నారు. కాగా తన స్వగ్రామానికి రావడానికి దామోదర్ యాదవ్ తన సతీమణి స్వర్ణలతతోపాటు అతడి ఇద్దరు కూతుళ్లు కెనడా నుంచి వచ్చారు. దీంతో బుధవారం హైదరాబాద్‌లోని విమానాశ్రయంలో దామోదర్ ఫౌండేషన్ ఇన్‌చార్జి వేల్పుల నాగరాజు అధ్వర్యంలో యాదవ సంఘం అధ్యక్షుడు ఆవుల ఎల్లయ్య, ధర్మారం ఉపసర్పంచ్ ఆవుల లతాశ్రీనివాస్, సంఘ నాయకులు జంగ మహేందర్, జెల్ల సంపత్, ఆవుల మల్లేశం, జీల్ల కనకయ్య, తమ్మడబోయిన అంజయ్య, ఆవుల రాజేశం, మిత్రులు గంధం నారాయణ, మూల మల్లేశం, నందాల మల్లేశం, దేవి లావణ్య, చిదుగు సంపత్ తదితరులు కలిసి పుష్పగుచ్ఛం అందజేసి సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు.